

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

గురువారం

19 జూన్ 2025 పేజీలు : 08


సీఐడీ నమోదు చేసిన కేసులో.. కాకాణికి

# జూలై 2 వరకు రిమాండ్



**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :**

బాపట్ల పరిధిలోని ఏపీ సీఐడీ సిట్ బృందం దర్యాప్తు చేస్తున్న సర్వేపల్లి రిజర్వాయర్ నుంచి అక్రమంగా గ్రావెల్ తరలించారనే ఆరోపణలపై నమోదైన కేసులో రెండవ నిందితుడు గా ఉన్న మాజీ మంత్రి, వైసిపి నెల్లూరు జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డిని పిటి వారెంట్‌పై బుధవారం నెల్లూరు రెండో అదనపు మెజిస్ట్రేట్ కోర్టులో సీఐడీ పోలీసులు హాజరు పరిచారు. నిందితుడు కాకాణి గోవర్ధన్ రెడ్డిని జూలై 2 వరకు రిమాండ్‌కు తరలిస్తూ రెండవ అదనపు మెజిస్ట్రేట్ శారదా రెడ్డి ఉత్తర్వులు చేశారు. కాకాణి గోవర్ధన్ రెడ్డిని గట్టి పోలీసు బందోబస్తు నడుమ న్యాయమూర్తి ఎదుట బుధవారం హాజరు -మిగతా 2లో




## కాకాణి బెయిల్ పిటిషన్ ఉత్తర్వులు 20న

పొదలకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఒక క్రిమినల్ కేసులో అరెస్టయి రిమాండ్‌లో ఉన్న గోవర్ధన్ రెడ్డి బెయిల్ పిటిషన్ విచారణ అదనపు జిల్లా కోర్టులో బుధవారం జరిగింది. పోలీసుల తరపున స్పెషల్ పీపీ విజయమ్మ తమ వాదనలు వినిపించారు. వాదనలు విన్న 5వ అదనపు జిల్లా జడ్జి (ఎస్సీ, ఎస్టీ కోర్టు ప్రత్యేక జడ్జి) సరస్వతి బెయిల్ పిటిషన్‌పై తుది ఉత్తర్వులు ఈనెల 20వ తేదీకి వాయిదా వేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

సరస్వతీ సమాజం సేవలు

# అభినందనీయం

వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి ప్రతిభా పురస్కారాల అవార్డుల ప్రధానోత్సవం




2లో

కూటమి ప్రభుత్వం శాంతి భద్రతలను

# కాపాడడంలో విఫలం

జిల్లా వైసీపీ మహిళా అధ్యక్షురాలు సునంద స్పష్టం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం శాంతిభద్రతలను కాపాడడం, మహిళలు, చిన్నపిల్లల భద్రత రక్షణ విషయంలో ఘోరంగా విఫలమైందని నెల్లూరు జిల్లా వైసీపీ మహిళా అధ్యక్షురాలు కాకుటూరు సునంద స్పష్టం చేశారు. బుధవారం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. మహిళల మీద ప్రతిరోజు ఎక్కడ దారుణాలు జరుగుతున్నాయని తెలిపారు. ఒక సంఘటన జరిగి అది మర్చిపోదాం అనుకునే లోపే మరోచోట మరొక సంఘటన జరుగుతుందని చెప్పారు. తాజాగా కుప్పం నియోజకవర్గంలో శిరీష అనే మహిళ మీద జరిగిన సంఘటన విషయంలో ఈ ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితి అన్నారు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలో ఒక మహిళను అధికార పార్టీకి చెందిన ఒక కార్యకర్త ఆ మహిళ భర్త చేసిన అప్పును తీర్చలేదని నెపంతో మహిళని తన బిడ్డ ఎదురుగా చెట్టుకు కట్టేసి కొట్టడం అనేది సమాజం మొత్తం సిగ్గుతో తలదించుకోవాల్సిన విషయమన్నారు. బాధితురాలు శిరీష యొక్క భర్త తిమ్మరాయప్ప ఒక వ్యక్తి దగ్గర 80 వేల అప్పు తీసుకుని తిరిగి చెల్లించే క్రమంలో ఆలస్యం ఇవ్వడంతో అతనిని కూడా ఇలాగే చెట్టు కట్టేసి కొట్టిన పరిస్థితిలో అతను భయపడి ఊరు వదిలి వెళ్ళిపోతే బాధితురాలు శిరీష తన బిడ్డను చూసుకుంటూ పనులకు వెళ్లి కొద్దికొద్దిగా తన భర్త చేసిన అప్పును తీర్చుకుంటూ జీవనం సాగిస్తుందన్నారు. ఆమెను పట్టుకొని అప్పు మొత్తం -మిగతా 2లో

సర్వేపల్లి ప్రజలు భరోసాగా

# సోమిరెడ్డి కుటుంబం

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

ఎవరికి ఏ కష్టమొచ్చినా తామున్నామంటూ సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, శృతిరెడ్డి దంపతులు అభయమిస్తున్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల బాగోగులను తెలుసుకోవడంలో భాగంగా బుధవారం ముత్తుకూరు మండలం పోలంరాజుగుంటలో పర్యటించారు. పేదల కష్టాలను తెలుసుకునేందుకు వచ్చిన సోమిరెడ్డి ఇంటి బిడ్డలకు తమ లోగిలిలోకి గ్రామస్తులు ఆత్మీయ ఆహ్వానం పలికారు. టీడీపీ కూటమి ప్రభుత్వం -మిగతా 2లో





నామినేటెడ్ రేసులో..

టీడీపీ నేత

# మాతంగి కృష్ణ



> ఎస్సీలకు ప్రాతినిధ్యం వహించే డైరెక్టర్ పోస్ట్ కోసం ప్రయత్నాలు

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**

తెలుగుదేశం పార్టీ త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా భర్తీ చేస్తున్న నామినేటెడ్ పోస్టులకు సంబంధించి నెల్లూరు రూరల్‌కి సంబంధించి టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ పేరు పరిశీలనలో మిగతా 2

# శ్రీకృష్ణ ధర్మరాజుస్వామి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించాలి

**నెల్లూరు ఆర్డీవో ఎన్ఎస్ అనూష**



**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :** ప్రతి మూడేళ్లకు ఒకసారి జరిగే శ్రీకృష్ణ ధర్మరాజు స్వామి వారి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని నెల్లూరు ఆర్డీఓ ఎన్ఎస్ అనూష సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం మూలపేటలోని ద్రౌప్రతి దేవి సమేత శ్రీకృష్ణ ధర్మరాజస్వామి వారి ఆలయంలో బ్రహ్మోత్సవాల నిర్వహణకు సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.. ఈనెల 25 నుండి జూలై 15 వరకు 21 రోజుల పాటు బ్రహ్మోత్సవాలు జరుగుతాయని పేర్కొన్నారు. మహాభారతంలోని అన్ని ఘట్టాలను 21 రోజుల పాటు ఉత్సవాలు రూపంలో ప్రదర్శించడం ఈ బ్రహ్మోత్సవాల ప్రత్యేకతగా ఆర్డీవో చెప్పారు. మూడేళ్లకు ఒకసారి నిర్వహించే ఈ బ్రహ్మోత్సవాల్లో ప్రధానంగా వచ్చే నెల 5వ తేదీ తపస్సు మాను ఉత్సవం, 13వ తేదీ అగ్నిగుండం ఉత్సవాలకు భక్తులు విశేషంగా హాజరవుతారని, అందుకు తగ్గట్లుగా అన్ని ఏర్పాట్లు చేయవలసిందిగా కోరారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ముఖ్యంగా మున్సిపల్ శాఖ వారు శివాలయ పరిసర ప్రాంతాలను అత్యంత పరిశుభ్రంగా ఉంచి బ్లీచింగ్, మంచినీటి సరఫరా తదితర పనులు చేయాలన్నారు. పోలీస్ శాఖ వారు బందోబస్తు ఏర్పాటుతోపాటు తపస్సు మాను, అగ్నిగుండం రోజున ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అగ్నిమాపక శాఖ వారు అగ్నిగుండం రోజున అప్రమత్తంగా ఉంటూ ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. క్రౌడ్ మేనేజ్మెంట్‌ను నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. అలాగే అంతరాయం లేని నిరంతర విద్యుత్ ప్రసారానికి చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. ప్రాథమిక చికిత్సకు అవసరమైన అన్ని మందులతో పాటు ఎండలు ఎక్కువగా ఉన్నందున ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల ఆహ్వాన కరపత్రాలను, వాల్ పోస్టర్లను అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక నేతలు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో దేవాదాయ సహాయ కమిషనర్ జనార్దన్ రెడ్డి, ఆలయ ఈవో జానకి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ అనూరాధ, వేమిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి, విద్యుత్, పోలీసు మున్సిపల్ మున్సిపల్, ఫైర్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సరస్వతీ సమాజం సేవలు అభినందనీయం

**వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి**

**ప్రతిభా పురస్కారాల అవార్డుల ప్రధానోత్సవం**



**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :** నగరంలోని మూలాపేటలో అన్నదేవుల గోవిందరెడ్డి సరస్వతి సమాజం ప్రతిభా పురస్కారాల అవార్డు ప్రధానోత్సవంలో ముఖ్య అతిథులుగా నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి బుధవారం పాల్గొని పదవ తరగతి విద్యార్థులకు ప్రోత్సాహక అవార్డులను అందించారు. ఇరువురు నేతలు సరస్వతీ సమాజంలో ఏర్పాటు చేసిన నూతన భోజనశాలను ప్రారంభించారు. వారిని సరస్వతి సమాజం నిర్వహకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ.. గత 20 ఏళ్లుగా సరస్వతి సమాజం నిర్వాహకులు విద్యార్థుల అభివృద్ధికి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అనంతరం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతిభ కలిగిన నిరుపేద విద్యార్థులకు ప్రతి ఏడాది నగదు ప్రోత్సాహకాలను అందిస్తూ సరస్వతీ సమాజం అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. రాష్ట్ర మంత్రి డాక్టర్ నారాయణ పేద విద్యార్థుల కోసం వీఆర్ హైస్కూల్, మూలపేట ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చేస్తున్నారన్నారు. అదేవిధంగా సరస్వతి సమాజం ఆవరణలో గ్రంథాలయానికి బిల్డింగ్ కావాలని కమిటీ సభ్యులు కోరారని, ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకువెళ్లి బిల్డింగ్ నిర్మిస్తామని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో సరస్వతి సమాజం అధ్యక్షులు మోపూరు పెంచలయ్య, సమాజం కమిటీ సభ్యులు, తెలుగుదేశం నాయకులు, ప్రభుత్వ పాఠశాల హెచ్ఎంలు, విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం శాంతి భద్రతలను కాపాడడంలో విఫలం

*(మొదటి పేజీ తరువాయి)*

తీర్చుమని అసభ్య పదజాలంతో దూషిస్తూ, లాక్కుని వెళ్లి చెట్టుకి కట్టేసి కర్రలతో కొట్టడం అనేది అనాగరిక చర్య అన్నారు. మహిళకు అప్పు ఇచ్చిన ముని కన్నప్ప అనే వ్యక్తి తెలుగుదేశం నాయకుడు కావడంతో అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అంటే తెలుగుదేశం నాయకులు అయితే ఏం చేసినా, ఎటువంటి దాడులకు పాల్పడిన చెల్లుతుందా.. అని ప్రశ్నించారు. శిరీష అనే మహిళకి అంగవైకల్యం కలిగిన ఒక కూతురు ఉంటే.. ఆ కూతురికి వచ్చే 6 వేల రూపాయల పెన్షన్ కూడా ముని కన్నప్ప అనే వ్యక్తికి వడ్డీ రూపంలో చెల్లిస్తుందని పేర్కొన్నారు. 5 రూపాయల వడ్డీ తీసుకుంటూ కూడా ముని కన్నప్ప అనే వ్యక్తి కనీసం కనికరం లేకుండా ఇలా దారుణంగా ఒక మహిళని చెట్టు కట్టేసి, కర్రలతో దాడి చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. ఇంతటి అరాచక పాలన కూటమి ప్రభుత్వంలోనే జరుగుతుందని వివరించారు. హోం మంత్రి అనిత తమ పార్టీ నాయకుడు జగన్మోహన్ రెడ్డి, వారి సతీమణి భారతిని, మా పార్టీ నాయకులు రోజాని, ఇతర నాయకులని తిట్టడంలో, మా నాయకులపై అక్రమ కేసులు పెట్టి అరెస్టులు చేసి వేధించడంలో చూపే శ్రద్ధలో కొంచెమైనా మహిళలని, బాలికలని రక్షించడానికి, భద్రత కల్పించడానికి పెడితే ఈ దారుణాలు ఆగుతాయన్నారు. ఎన్నికల ముందు పవన్ కళ్యాణ్ మహిళలకు నేను తోడుంటానని చెప్పి సుగాలి ప్రీతి కేసును అడ్డుపెట్టుకొని మహిళల మీద అన్యాయం జరుగుతుంది, అఘాయిత్యాలు జరుగుతున్నాయని ఊగిపోయిన పవన్ కళ్యాణ్ ఈరోజు మహిళల పట్ల జరుగుతున్న దారుణాలు చూసి ప్రశ్నించాలని సూచించారు. రాష్ట్రంలో ఇవాళ రోజుకు సుఖాల ప్రీతి కేసు లాంటి సంఘటన జరుగుతుంది. అయినా పవన్ కళ్యాణ్ నోరు మెదపడం లేదని చెప్పారు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరం రోజుల్లో రాష్ట్రంలో 188 మంది మహిళలపై అత్యాచారాలు అఘాయిత్యాలు దాడులు జరిగితే కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యం ఉన్న పవన్ కళ్యాణ్ గానీ, బిజెపి కానీ కనీసం స్పందించడం లేదన్నారు. సుమారు 15 మంది మహిళలని హత్య చేస్తే పట్టించుకోవడం మానేసి ప్రభుత్వం మద్యపానాన్ని, గంజాయిని అభివృద్ధి చేసే పనిలో ఉందని చెప్పారు.రాష్ట్రంలో మద్యపానం, గంజాయి వాడకాలు విపరీతంగా చిన్న పిల్లల నుండి పెద్దవారి వరకు అందరికీ అందుబాటులో ఉండడంతో మత్తులో ఆలోచన శక్తి కోల్పోయి ఇంత దారుణాలకు పాల్పడుతున్నారు. ఇకనైనా చంద్రబాబు కళ్ళు తెరిచి రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులను, హత్యలను, అత్యాచారాలను అరికట్టి మహిళలకు భద్రత కల్పించాలని కోరారు. బాధిత మహిళలకు వైఎస్ఆర్సిపి మహిళా విభాగం తోడుగా నిలుస్తుందని, వారికి సరైన న్యాయం జరిగే వరకూ వారి తరఫున తాము పోరాడుతామని పేర్కొన్నారు.

## సీఐడీ నమోదు చేసిన కేసులో.. కాకాణికి జులై 2 వరకు రిమాండ్

*(మొదటి పేజీ తరువాయి)*

పరిచారు. జిల్లా కోర్టు ఆవరణలో పెద్ద సంఖ్యలో ఉన్న పోలీసులు బందోబస్తు నిర్వహించి గుర్తింపు కార్డులు ఉన్న వారిని మాత్రమే లోపలికి అనుమతించారు. కోర్టు ఉత్తర్వుల అనంతరం గోవర్ధన్ రెడ్డిని జిల్లా జైలుకు తరలించారు.

## నామినేటెడ్ రేసులో టీడీపీ నేత మాతంగి కృష్ణ

*(మొదటి పేజీ తరువాయి)*

ఉంది. ఎస్సీ మాదిగ కోటాలో ఆయన పేరు వినిపిస్తోంది మొదటి నుంచి తెలుగుదేశం పార్టీ బలోపేతానికి మాతంగి కృష్ణ నిరంతరం శ్రమించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో పలు ఇబ్బందులు పడ్డారు. నామినేటెడ్ పదవికి సంబంధించి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆశీస్సులు కూడా దక్కాయి. జిల్లాలో జరిగిన కొన్ని అనూహ్య పరిమాణాల నేపథ్యంలో .. ఓ నేత నిర్ణయం కారణంగా మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఆయన పేరును పరిశీలిస్తున్నారు. మరోవైపు ఆయన తన వంతు ప్రయత్నంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ మంత్రి జవహర్,. మాదిగ కార్పొరేషన్. చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి తో పాటు టిడిపిలో కీలక నేత అచ్చెన్నాయుడుతో విజయవాడలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నామినేటెడ్ పదవుల కోసం ఎవరికి వారు తమ ప్రయత్నాల్లో ఉన్నారు.

## సర్వేపల్లి ప్రజలకు భరోసాగా సోమిరెడ్డి కుటుంబం



*(మొదటి పేజీ తరువాయి)*

అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించడంతోపాటు ప్రజల బాగోగులను సోమిరెడ్డి దంపతులు తెలుసుకున్నారు. ప్రతి సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీనిచ్చారు. సర్వేపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధికి మారుపేరుగా తీర్చిదిద్దడమే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి లక్ష్యమని స్పష్టం చేశారు.

## కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

**సిసి రోడ్డుకు శంకుస్థాపన చేసిన వేమిరెడ్డి**



**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు నెల్లూరు నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి అన్నారు. బుధవారం నగరంలోని 14వ డివిజన్ పరిధిలోని సిసి రోడ్డు నిర్మాణానికి కార్పొరేటర్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్లపాక అనురాధ డివిజన్ ముఖ్య నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేనివిధంగా నెల్లూరు నగరం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం రాష్ట్రంలో రోడ్లన్నీ బాగుపడ్డాయన్నారు. నేడు బాలాజీనగర్‌లోని సిసి రోడ్లకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. నగరంలోని అన్ని ప్రాంతాల్లో సిమెంట్ రోడ్డులను పూర్తి చేస్తామని వేమిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, నగరపాలక అధికారులు ఏఈలు, డీఈలు పాల్గొన్నారు.

# మంత్రి ఆనం ఆదేశాలతో కదిలిన యంత్రాంగం





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలతో జాతీయరహదారిని బుధవారం హైవే అథిరిటీ, ఆర్డీవో, వివిద శాఖల అధికారయంత్రాంగం కదిలింది. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో నెల్లూరు-ముంబాయి జాతీయరహదారిపై తరచూ ప్రమాదాలు జరుగుతుండడం, ఇటీవల వారంలోగానే రెండు ప్రమాదాలు జరిగి ముగ్గురు మృతిచెందడం తెల్సిందే. కాగా ఆ ప్రమాదకర ప్రాంతాలను అధికారులు పరిశీలించి తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశించారు. దాంతో తరచూ జాతీయరహదారిపై ప్రమాదాలు జరిగే ప్రాంతాలను అధికారులు పరిశీలించారు. జాతీయ రహదారి 67(హుబ్లీ-కృష్ణపట్టణం రోడ్డుపై హసనాపురం క్రాస్‌రోడ్డు వద్ద జరుగుతున్న ప్రమాదాలను వివరిస్తూ మంత్రి ఆనం ఆయా శాఖల అధికారులకు లేఖద్వారా ఆదేశాలిచ్చారు. ఈమేరకు బుధవారం నేషనల్‌హైవే అథారిటి, పోలీస్, రెవిన్యూ, ఆర్‌అండ్‌బి, రవాణా శాఖల అధికారులు ఈరోడ్డును పరిశీలించారు. ప్రమాదాలు జరిగేందుకు గత పరిణామాలు, కారణాలు గురించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వారు చర్చించారు. నేషనల్‌హైవేఅథారిటీ ప్రాజెక్ట్‌డైరెక్టర్ కె.పి.చౌదరి మాట్లాడుతూ.. మంత్రి సూచనల మేరకు ఈ రహదారిని పరిశీలించామని, మితిమీరినవేగం, ఓవర్‌లోడ్ కారణంగా ప్రమాదాలు జరుగుతున్నట్లు గుర్తించామన్నారు. ఈమేరకు అన్నిశాఖల సమన్వయంతో అతివేగం, అధికలోడులను నివారించేలా అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని, అవసరమైన సూచికబోర్డులు ఏర్పాటు చేస్తామని, రహదారిపై పెయింటింగ్ వేయిస్తామని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా అప్రమత్తంగా అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీవో భూమిరెడ్డి పావని, ఆర్‌అండ్‌బి ఎస్‌ఈ గంగాధర్, జిల్లా రవాణా కమీషనర్ చందర్, స్థానిక ఎంవిఐ ఎం.రాములు, పంచాయతీరాజ్ ఈఈ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు కంచి ట్రస్ట్ ఆర్థికసాయం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ఇటీవల మృతిచెందిన రెండు కుటుంబాల వారికి 10వేల రూపాయలవంతున 20వేలరూపాయలను నిత్యాన్నదాత, శ్రీ సాంబశివ చారిటబుల్‌ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి బుధవారం అందజేశారు. నిత్యాన్నదాతగా, అనేక సామాజికసేవా కార్యక్రమాల ప్రదాతగా ఉన్న పరమేశ్వరరెడ్డి ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో రెండేళ్ళక్రితం నిత్యాన్నదానాన్ని ప్రారంభించి అందుకుగాను దాదాపు 65లక్షల రూపాయలతో అధునాతన భవనాన్ని కూడా నిర్మించి రోజుకు ఆరేడు వందలమందికి అన్నదానం అన్ని రకాల కూరలతో అత్యంత రుచికరంగా అందిస్తున్నాన్న విషయం తెల్సిందే. దాంతోపాటు ఆత్మకూరు పట్టణవాసుల ప్రయోజనార్థం ఒక శవయాత్రా రథాన్ని తమ ట్రస్ట్ ద్వారా ఏర్పాటుచేశారు. ఐదు శవశీతలపేటికలను కూడా తమ ట్రస్ట్ ద్వారా సమకూర్చారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ఎవరు మృతిచెందినా ఆ కుటుంబానికి మట్టి ఖర్చులకోసం తమవంతుగా ట్రస్ట్ ద్వారా 10వేలరూపాయల వంతున ఆర్థిక సాయమందిస్తున్నారు. టెన్త్‌లో ప్రతిభచూపి అధికమార్కులు సాధించిన విద్యార్థులకు 20వేలు, 15వేలు, 10వేలరూపాయల వంతున ప్రోత్సాహక నగదుపారితోషికాలను అందజేస్తున్నారు. ఉత్తమ ఉపాధ్యాయులను గౌరవిస్తూ వారిని సన్మానిస్తున్నారు. నిత్యం వేలాదిమంది ప్రయాణీకులు వేచి ఉండే ఆత్మకూరులోని మున్సిపల్ బస్టాండు, నెల్లూరుపాళెం కూడలివద్ద త్రాగునీరు లేక అందరూ అలమటిస్తుండగా గమనించిన కంచి పరమేశ్వరరెడ్డి సత్వరమే స్పందించి నిత్యంత వేలాదిమంది ప్రయాణీకులకు శీతలత్రాగునీటిని అందిస్తున్నారు. ఆత్మకూరులో ఇటీవల మృతిచెందిన 7వవార్డుకు చెందిన షేక్ మహబూబ్‌బాషా, 21వవార్డుకు చెందిన యాకసిరి పోలమ్మ కుటుంబాలను ఆయన పరామర్శించి ఆయా కుటుంబాలకు 10వేల రూపాయలవంతున 20వేల రూపాయలను అందజేశారు. ఆయా కుటుంబాలకు తాను అండగా ఉంటానని కూడా కంచి తరపున భరోసా ఇచ్చారు. మృతిచెందిన అనేక పేదకుటుంబాల వారికి కంచి అందజేస్తున్న ఆర్థికసాయం ఎంతో వెసులుబాటుగా ఉంది. ఆయన దయార్థ్ర హృదయానికి అందరూ శతకోటి వందనాలు తెలుపుతున్నారు. ఇన్ని రకాలుగా సామాజికసేవలందిస్తున్న కంచి సేవలను సర్వత్రా కొనియాడుతూ ఆయనకు దైవబలం పెరగాలని, ఇంకా ఎన్నోరకాల సేవలు అందించాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు. సాయమందుకున్న మృతుల కుటుంబాలవారు పరమేశ్వరరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు మల్లవరపు జయేంద్రప్రసాద్‌రెడ్డి, అచ్చోలు నారశింమారెడ్డి, బీజేపీ సీనియర్ నాయకుడు కుడుముల సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేరారెడ్డిపల్లిలో పొలంపిలుస్తోంది




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని పేరారెడ్డిపల్లిలో బుధవారం మండల వ్యవసాయాధికారి కె.కిషోర్‌బాబు ఆధ్వర్యంలో పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏడిఏ వి.దేవసేనమ్మ అతిథిగా పాల్గొన్నారు. క్షేత్రపరిశీలన కూడా నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సదస్సులో రైతులనుద్దేశించి దేవసేనమ్మ ప్రసంగిస్తూ ఖరీఫ్ 2025-26కు గాను ప్రతి గ్రామంలో పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, సబ్సిడిల గురించి ఆమె వివరించి ఈ అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రస్తుతం అందిస్తున్న పచ్చిరొట్ట పైర్ల విత్తనాల వివరాలను ఆయన వివరించారు. అన్నదాత సుఖీభవ, పిఎంకిసాన్‌పథకం, మట్టినమూనాల సేకరణ గురించి ఆమె వివరించారు. వరినార్లను ఆయన పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో వ్యవసాయాధికారి కిషోర్‌బాబు మాట్లాడుతూ.. రైతులకు సబ్సిడితో జిప్సమ్ ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏయివో కె.పోలయ్య, ఎంపీఈఓ షేక్ ఖాజానవాజ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.




నెల్లూరులో బోడే రామచంద్ర యాదవ్..

# జన్మదిన వేడుకలు




**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్ జన్మదిన వేడుకలను నెల్లూరు నగరంలో యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు బొమ్మి నాగ కిషోర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా బొమ్మి నాగ మాట్లాడుతూ.. బీసీలకు రాజ్యాధికారం దక్కాలన్న లక్ష్యంతో బోడె రామచంద్ర యాదవ్ భారత చైతన్య యువజన పార్టీని స్థాపించారన్నారు. బీసీపు రాజకీయంగా అభివృద్ధి చెందాలన్నదే ఆయన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు ఎస్ఎస్ యాదవ్, నక్కా దినేష్ యాదవ్, రామ్మోహన్ యాదవ్, నాగేంద్ర యాదవ్, మురళి మోహన్ రాజు, రమేష్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పర్వతరెడ్డి కృతజ్ఞతలు : మహమ్మద్ రవూఫుద్దీన్



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రాంజీ నగర్ వైసిపి ఆఫీసులో వైసీపీ మైనార్టీ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధిగా మహమ్మద్ రవూఫుద్దీన్ నియమితులైన సందర్భంగా బుధవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్బంగా పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మహమ్మద్ రవూఫుద్దీన్ అభినందనలు తెలియజేశారు. మైనార్టీ ప్రజల సమస్యల పరిష్కార దిశగా మహమ్మద్ రవూఫుద్దీన్ సేవలందించాలని.. చంద్రశేఖర్‌రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు షేక్ సిద్దిక్, వైఎస్ఆర్సిపి ముస్లిం సంచార జాతుల విభాగం అధ్యక్షులు బాబా బాయ్, 14 డివిజన్ అధ్యక్షులు అబ్దుల్ మస్తాన్, మైనార్టీ నాయకులు షఫీ, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన ఆనం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరులోని హెచ్ఎన్ఆర్ కళ్యాణ మండపంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఎం.బాబు వివాహ వేడుకకు నెల్లూరు రూరల్ నియోజవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్‌రెడ్డి హాజరు కావడం జరిగింది. అనంతరం నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర అధ్యక్షుడు, 37వ డివిజన్ కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాస్ యాదవ్, మాజీ కార్పొరేటర్, 28వ డివిజన్ ఇన్‌చార్జ నెల్లూరు మదన్ మోహన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి రావు శ్రీనివాస్ రావు, రాష్ట్ర బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీ శ్యామ్ సింగ్, జిల్లా సెక్రెటరీ ఆదిరెడ్డి, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎంప్లాయిస్, పెన్షనర్స్ విభాగ అధ్యక్షులు కనకట్ల మోహన్ రావు ముదిరాజ్, బూత్ కమిటీ అధ్యక్షుడు సుబ్బారెడ్డి, ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు నవీన్ కుమార్ రెడ్డి,19వ డివిజన్ నాయకులు లక్ష్మీనారాయణ, 33వ డివిజన్ ఇన్‌చార్జ అశోక్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్ఎల్సీ.. ఎస్సీ డివిజన్-2 ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా గజేంద్రరెడ్డి


## పలువురు ఇంజనీరింగ్.. పరిపాలన అధికారులు శుభాకాంక్షలు

**నెల్లూరు/వేదాయపాళెం, మేజర్‌న్యూస్ :** తెలుగు గంగ సర్కిల్ ఆధీనంలో ఉన్నఎస్ఎస్ఎల్సీ.. ఎస్సీ డివిజన్-2 రెగ్యులర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా గజేంద్రరెడ్డి బుధవారం అధికారికంగా భాద్యతలు స్వీకరించారు. ఈమేరకు ఇక్కడ ఇన్చార్జి ఎగ్జి క్యూటివ్ ఇంజనీరుగా అదనపు భాద్యతలు నిర్వర్తి స్తున్న జి.రామ చంద్రమూర్తి రికార్డులు అప్పగించారు. ఇటీవల ఏపా రాష్ట్రప్రభుత్వం చేపట్టిన పదోన్నతులు, సాధారణ బదిలీల ప్రక్రియల్లో భాగంగా నాయుడుపేట ఇరిగేషన్ సబ్డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా పనిచేస్తున్న గజేంద్ర రెడ్డికి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా పదో న్నతి కల్పించడంతోపాటు ఎస్ఎస్ఎల్సీ.. ఎస్సీ డివిజన్-2 ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా పోస్టింగ్ ఇస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన బడింది. ఈమేరకు బుధవారం భాద్యతలు స్వీక రించిన గజేంద్రరెడ్డి మర్యాదపూర్వకంగా సూప రిండెంటింగ్ ఇంజనీరు నర్ల రాధాకృష్ణారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇదే క్రమంలో ఎస్ఎస్ఎల్సీ.. ఎస్సీ డివిజన్-2 ఎగ్జి క్యూటివ్ ఇంజనీరుగా భాధ్యతలు స్వీకరించిన గజేంద్ర రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పలువురు ఎగ్జిక్యూటివ్, డిప్యూటి ఎగ్జిక్యూటివ్, అసిస్టెంట్ ఇంజనీరు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు స్థాయి అధికారులు, పరిపాలన విభా గాలకు చెందిన అధికారులు. ఉద్యోగ సంక్షేమ సంఘాల నాయకులు పుష్పగుచ్చాలు అందజేసి, శాలువా లు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా ఎస్ఎస్ఎల్సీ.. ఎస్సీ డివిజన్-2 నూతన



ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా భాధ్యతలు తీసుకున్న గజేంద్రరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ ప్రోత్సా హం, ఉన్నతాధికారుల మార్గదర్శకాలు, సహో ద్యోగుల సహకారం, రైతులు, ప్రజల భాగస్వా మ్యంతో శాఖాపర మైన పురోగతిని ప్రగతిబాట పట్టించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# బ్లాక్ స్పాట్స్‌ను పరిశుభ్రం చేసి గ్రీన్ స్పాట్స్‌గా మార్చండి



## కమిషనర్ వైఓ నందన్

**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో బహిరంగ ప్రదేశాలలో వ్యర్ధాలు వేస్తున్న బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి, వాటిని పరిశుభ్రం చేసి గ్రీన్ స్పాట్స్‌గా మార్చిన అనంతరం ఆయా ప్రాంతా ల్లో వ్యర్ధాలు వేయకుండా నిరంతరం పర్యవేక్షిం చాలని శానిటేషన్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులను కమిష నర్ ఆదేశించారు. నెల్లూరు నగరపాలక సంస్థ పబ్లిక్ హెల్త్ విభాగం, వార్డ్ సచివాలయ శాని టేషన్ కార్యదర్శులతో వారాంతపు సమీక్ష సమా వేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఇంటింటి చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే వ్యర్ధాలను అందించేలా పర్యవేక్షించాలని, బహిరంగ ప్రదేశాలలో చెత్తను వేసే వారిని గుర్తించి జరిమానాలు విధించాలని ఆదేశిం చారు. నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తుల క్రయవిక్రయాలను నిరంతరం పర్యవేక్షించి ప్లాస్టిక్ వినియోగదారులకు జరిమానాలు విధించాలని సూచించారు. నగరవ్యాప్తంగా జరుగుతున్న డ్రైను కాలువల పూడికతీత పనులతో పాటు పూర్తిస్థాయిలో సిల్ట్ తొలగించే పనులను ఈనెల చివరి నాటికి పూర్తి చేయాలని కమిషనర్ ఆదేశించారు. నగరం మొత్తం చిన్న, పెద్ద డ్రైను కాలువల్లో జరుగుతున్న డీసిల్టేషన్ పనులను క్రమం తప్పకుండా చేపట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రామ్మోహన్ రావు, ఈఈ రహంతు జానీ, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య, వెటర్నరీ వైద్యులు డాక్టర్ మదన్ మోహన్, మలేరియా విభాగం అధికారి జిజియా బాయి, సూపరింటెండెంట్ సులోచన, శానిటేషన్ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు, వార్డ్ సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దొంతాలి, అంబాపురంలో పొలం పిలుస్తుంది




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని దొంతాలి, అంబాపురం గ్రామంలో పొలం పిలుస్తున్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు అన్నదాత సుఖీభవ ఈ కేవైసీ పెండింగ్ ఉన్న రైతులు చేయించుకోవలసినదిగా తెలియజేయడం జరిగింది. కలుపు నివారణకు ఒక లీటర్ బుటాక్లోర్ లేదా అర లీటరు ప్రేటిలెక్లోర్ ఎకరానికి ఇసుకలో కానీ యూరియాలో కానీ కలిపి చల్లుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్వి నాగ మోహన్, మండల స్థాయి అధికారులు, గ్రామ సచివాలయం అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.




## ఆత్మకూరు ఇరిగేషన్ ఈఈగా రవి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా ఎం.రవి నియమితులై బుధ వారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఈఈగా పని చేస్తున్న డీఈఈ రావూరు వెంకటేశ్వర్లు పదోన్నతిపై ఒంగోలుకు బదిలీ కాగా ఒంగోలు నుండి రవి ఆత్మకూరుకు ఈఈగా బదిలీ అయ్యారు. ఆయన గతంలో ఆత్మకూరు ఇరిగేషన్ డీఈఈగా పనిచేశారు.

## ఇరిగేషన్ ఈఈని సన్మానించిన మాల్యాద్రి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎం.రవిని బుధవారం నియోజకవర్గ తెలుగుదేశం వడ్డెర సాధికారసమితి కన్వీనర్ చల్లా మాల్యాద్రి ఘనంగా సన్మానించారు. ఈఈని మాల్యాద్రి శాలువా, పుష్పగుచ్ఛంలతో ఘనంగా సన్మానించి అబినందనలు తెలిపారు. ఆత్మకూరు ఈఈగా రావడం సంతోషదాయకమన్నారు. ఆత్మకూరులో గతంలో డీఈఈగా పనిచేసిన అనుభవంతో ఈఈగా బాధ్యతలు స్వీకరించిన రవి ఈప్రాంత రైతులకు సాగునీరందించడంలో, చెరువులను, కాలువలను వృద్ధిచేయడంలో ప్రత్యేకశ్రద్ధతో కృషిచేసి సేవలందించాలని మాల్యాద్రి కోరారు. ఈఈ విధుల నిర్వహణలో తమవంతుగా సహకారమందిస్తామని మాల్యాద్రి పేర్కొన్నారు.

## ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్‌గా సమీరా రెడ్డి



**సీతారామపురం, మేజర్‌న్యూస్ :** సీతారామపురం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్‌గా సిరిపురపు సమీరారెడ్డి బుధవారం నాడు బాధ్యతలు స్వీకరించారు. ఈమె సాధారణ బదిలీల్లో భాగంగా కర్నూలు జిల్లా కోసిగి మోడల్ స్కూల్ నుంచి ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న ముజుబుల్ రెహమాన్ గుంటూరు జిల్లా దుర్గి మోడల్ స్కూల్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సమీరారెడ్డి మాట్లాడుతూ.. ఆదర్శ పాఠశాల అభ్యున్నతికి, బాలికల వసతి గృహంలో అడ్మిషన్లు పెంచే విధంగా అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.

## ఎన్‌సీసీ విద్యార్థులకు యోగ శిక్షణాతరగతులు




**కావలి, మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కావలి పురపాలక సంఘ ఉన్నత పాఠశాల పాతూరు నందు ఎన్సిసి అధికారి షేక్ మస్తాన్వల్లి ఆధ్వర్యంలో యోగా గురువు గోపాల్ శిక్షణలో ఎన్సిసి విద్యార్థులకు యోగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుజాత పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతిరోజు యోగ ప్రాక్టీస్ చేయడం వలన మానసికంగా శారీరకంగా ఆరోగ్యంగా ఉత్సాహంగా ఉంటారని ఏకాగ్రత, క్రమశిక్షణవృద్ధి చెందుతాయని అలాగే విద్యార్థుల్లో నైపుణ్యత పెరుగుతుందని, తద్వారా ఆరోగ్యంగా ఉంటారని వారు తెలిపారు కాబట్టి ప్రతి విద్యార్థిని విద్యార్థులు ప్రతి రోజు యోగ తప్పక చేయాలని కోరారు.

## రుణాల రికవరీ శాతాన్ని పెంచాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి వెలుగు కార్యాలయ పరిధిలోని సీసీలు సిబ్బంది రుణాల శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలని ఏపీఎం స్రవంతి పేర్కొన్నారు. ఆమె బుధవారం వెలుగు కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్త్రీనిధి రుణాల రికవరీ శాతాన్ని పెంచాలన్నారు. సభ్యులు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలా చూడాలన్నారు. అర్హత గల గ్రూపులకు రుణాలు మంజూరు చేయాలన్నారు. కేటాయించిన లక్ష్యాలను నూరు శాతం పూర్తి చేయాలన్నారు. పొదుపు నగదు ప్రతి నెల చెల్లించాలన్నారు. ఈ సమావేశంలో సీసీలు పాల్గొన్నారు.

### ఏఎస్ పేటకు..

## పశు వైద్యాధికారిని నియమించండి

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని పశు వైద్యశాలకు రెగ్యులర్ పశు వైద్యాధికారిని నియమించాలని ఆ పరిధిలోని రైతులు ప్రజలు కోరుతున్నారు. ఏఎస్పేట పశువైద్యశాలలో పనిచేస్తున్న పశువైద్యాధికారి ఇటీవల జరిగిన బదిలీల్లో బదిలీ అయ్యారు. అయితే అప్పటినుంచి ఏఎస్ పేట పశు వైద్యశాలకు వైద్యాధికారి లేక రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. అలాగే ఇన్‌చార్జ్ పశు వైద్యాధికారిగా సుమారు 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న చాకలకొండ పశువైద్యాధికారికి అప్పచెప్పారు. రైతులు ప్రజలకు ఏ సమస్య వచ్చినా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెగ్యులర్ పశు వైద్యాధికారి వచ్చేంతవరకు మండలంలోని సమీపంలో ఉన్న చిరమణ పశువైద్యాధికారికి ఇన్‌చార్జ్ బాధ్యతలు ఇస్తే బాగుంటుందని రైతులు కోరుతున్నారు ఈ మేరకు పశుసంవర్ధక శాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ కు వినతిపత్రాన్ని అందజేసినట్లు రైతులు తెలిపారు.

వినియోగదారులకు సంతృప్తికర..

# సేవలందించడమే ప్రథమ కర్తవ్యం

● ఐవీఆర్ఎస్ సర్వేద్వారా విద్యుత్ శాఖ పనితీరుపై ప్రజాభిప్రాయ సేకరణ ● ట్రాన్స్ ఫార్మర్స్ దిమ్మెలపై ఫ్యూజ్ ఆఫ్‌కాల్.. లైన్ నెంబర్లు ● రాయించే పనులు వేగవంతం చేయాలి ● నెలాఖరు నాటితో 50శాతం అదనపు లోడ్ రాయితీ గడువు ● సోలార్ విద్యుత్ ప్రయోజనాలను క్షేత్రస్థాయి వరకు తీసుకెళ్లాలి ● రెవెన్యూ వసూళ్లను వేగవంతం చేయాలి ● విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీరు విజయన్






**నెల్లూరు/వేదాయపాళెం, మేజర్‌న్యూస్ :** విద్యుత్ పంపిణీ సంస్థ అభివృద్ధిలో పిల్లర్స్లో కీలక భాగస్వామ్యపాత్రపోషిస్తున్న వినియోగదారులకు సంతృప్తికర సేవలందించడమే అధికారులు, సిబ్బంది ప్రథమ కర్తవ్యంగా భావించాలని జిల్లా పర్యవేక్షక ఇంజనీరు విజయన్ సూచించారు. బుధవారం స్థానిక ఎలక్ట్రిసిటీ రెవెన్యూ కార్యాలయంలో నెల్లూరు టౌన్ విద్యుత్ ఆపరేషన్ డివిజన్ పరిధిలోని అధికారులతో సీనియర్ అకౌంట్స్ ఆ ఫీసర్ పి.మురళితో కలిసి కో–ఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించిన పర్యవేక్షక ఇంజనీరు విజయన్ మాట్లాడుతూ.. విద్యుత్ వినియోగదారులను పదే పదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దని, వివిధ రకాల విద్యుత్ సమస్యలు, రాయతీలు, సందేహాల నివృత్తి కొరకు వినియోగదారులు ఫోన్ చేసినప్పుడు ప్రతి అధికారి భాధ్యతగా వ్యవహరించాలని సహనంతో సమస్యలు తెలుసుకొని వెంటనే తగిన రీతిలో న్యాయం చేయాలని సూచించారు. సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నట్లు ఫిర్యాదులొస్తే శాఖాపరమైన చర్యలు తీసుకునేందుకు వెనుకాడబో మని హెచ్చరించారు. ప్రభుత్వం ఐవీఆర్ఎస్ సర్వేద్వారా విద్యుత్శాఖ పనితీరుపై ప్రజాభిప్రాయ సేకరణ చేస్తుందని, ప్రతి అధికారి భాధ్యతగా పనిచేయాలని, ఐవీఆర్ఎస్ ప్రజాభిప్రాయ సేకరణలో ఆరోపణలు వస్తే తక్షణ చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నెల్లూరు టౌన్ డివిజన్లో కేవలం 61.6శాతం మాత్రమే నిరంతర విద్యుత్ సరఫరా జరుగుతుందని, ఈ ప్రకారం చూస్తే 38.4శాతం మంది ప్రజలు, వినియోగదారులు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తుందన్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు పని తీరును మార్చుకొని సంతృప్తికర సేలందించేందుకు కృషి చేయాలన్నారు. జిల్లా విద్యుత్ శాఖలో పనిచేసే ప్రతిఅధికారి భాధ్యతగా తీసుకొని తమతమ పరిధిలో ఉన్న ట్రాన్స్ ఫార్మర్స్ దిమ్మెలపై ఫ్యూజ్ ఆఫ్‌కాల్.. లైన్ నెంబర్లు రాయించే పనులు వేగవంతం చేయాలని, ఆయా విద్యుత్ సెక్షన్ ఆఫీసులు, రెవెన్యూ కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులు ప్రభుత్వ నిర్దేశిత సమయపాలన పాటించాలని, అకశ్మిక తనిఖీల ద్వారా సకాలంలో విధులకు హాజరుకాని సిబ్బందిని గుర్తించి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాల్లో గృహ వినియోగదారులు వాడుకుంటున్న అదనపులోపు క్రమబద్ధీకరణకు ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి అందిస్తున్న 50శాతం రాయితీ పథకం గడువు ఈనెలాఖరు నాటితో ముగుస్తుందన్నారు. సబ్‌స్టేషన్లను అధికారులు తరచుగా తనిఖీలు చేయడంతోపాటు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలని, లోవోల్టేజీ సమస్యలు ఉన్న ప్రాంతాల్లో అదనపు ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలు పంపాలని సూచించారు. విద్యుత్ సంస్థ ఆర్థిక పురోగతిని దృష్టిలో ఉంచుకొని పెండింగ్ బకాయి వసూళ్ల వేగవంతంపై దృష్టిసారించాలని, డిజిటల్ చెల్లింపులపై వినియోగదారులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. నిర్వహణ పరమైన వైఫల్యాల వల్ల ట్రాన్స్‌ఫార్మర్స్ ఫెయిల్యూర్‌కు కారనమవుతున్నట్లు తెలుస్తోందన్నారు. ఇలాంటి చర్యలు మరలా పునరావృతం కాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో ఈఈ శ్రీధర్, డిఈఈలు తాటిపర్తి కిరణ్కుమార్, అశోక్, సునీల్, అసిస్టెంట్ ఇంజనీర్లు జీవీ జయకుమార్, ఐ.లక్ష్మీనారాయణ, మునిశేఖర్, గోపాలకృష్ణ, బొజ్జా సురేష్, విజయకుమార్ (కిసాన్నగర్), కృష్ణవేణి, ఎంవీ రమణయ్య, షేక్ నశ్రుల్లా, జి.సుధాకర్, ప్రణీత, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్లు సురేఖ, ఆశాలత తదితరులు పాల్గొన్నారు.

# జీవవైవిధ్య పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలి

● వేటగాళ్లు హద్దుమీరితే నేరుగా రిమాండ్‌కే..
● వన్యపాణి ఆవాస ప్రాంతాల్లో నిఘా పటిష్టం చేయాలి
● అంతరించిపోతున్న సముద్రతాబేళ్లను రక్షించుకుందాం..
● జిల్లా అటవీ అధికారి కదిరి మహబూబ్ బాషా



**నెల్లూరు/వేదాయపాళెం, మేజర్‌న్యూస్ :** జీవవైవిధ్య పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందని, పర్యావరణ సమతుల్యత, సకల జీవరాశుల మనుగడలో కీలక భాగస్వామ్య పాత్ర పోషిస్తున్న వృక్షాలతోపాటు అమాయక వన్యజాతి సందలను కాపాడుకొవాల్సిన భాధ్యత మనందరిపై ఉందని జిల్లా అటవీ అధికారి కె.మహబూబా బాషా పిలుపునిచ్చారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వేటగాళ్లు హద్దుమీరి నిబందనలను ఉల్లంఘించి విచక్షణ రహితంగా అడవి జంతువులను హతమార్చేందుకు ప్రయత్నిస్తే నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి రిమాండ్కు పంపుతామనిసూచించారు. అడవి జంతువులకు వేటగాళ్ల తోపాటు అనేక రకాలుగా వాటిల్లుతున్న ముప్పును తప్పించెందుకు పటిష్ట నిఘా చర్యలతో అటవీ అధికారులు, సిబ్బంది కంకణబదులు కావాలని పిలుపునిచ్చారు. వేసవి ఎండల నేపథ్యంలో ఎండుముఖం పట్టిన అడవుల్లోని గ్రాసం (గడ్మి ఇప్పుడిప్పుడే చిగురిస్తుందని. అలాగే అడుగంటిన నీటి వనరులు అడపాదడపా వర్షాలకు కొంతమేర నిల్వలు ఏర్పడుతున్నాయని, ఈ పరిస్థితుల్లో ఆహార అన్వేషణ, దాహర్తిని తీర్చుకునేందుకు అలమటిస్తున్న అడవి జంతువులను అత్యంత క్రూరంగా మట్టుబెట్టేందుకు ప్రయత్నించే వేటగాళ్ల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. ప్రధానంగా వన్యప్రాణులు సేదతీరే ఆవాస ప్రాంతాల్లోనూ, ఆయా రేంజ్ల పరిధిలో ఉన్న రహస్య మార్గాలు, తనిఖీ కేంద్రాల వద్ద నిఘా చర్యలు పటిష్టం చేయాలన్నారు. అలాగే తీర ప్రాంతాల్లోని సముద్రతాబేళ్ల జాతిని రక్షిం చుకునేందుకు తగిన భద్రతా చర్యలతో సంసిద్ధులు కావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఎడాది అక్టోబరునెలలో సముద్రతీర ప్రాంతానికి 10కిలో మీటర్ల దూరంలో ఆడ, మగ తాబేళ్ళు సంయోగం (కలయి క) చెందుతాయని. ఈ క్రమంలోనే మగ తాబేలు సముద్రంలోకి వెళుతుందన్నారు. అయితే ఆడ తాబేలు మాత్రం ఇసుక మేటల మద్యన గూళ్ళను (నెట్స్) ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకొని నవంబరు. డిసెంబరు. జనవరి మాసాల్లో గ్రుడ్లను ఎడుతుందని, గ్రుడ్లుపెట్టేందుకు తాబేలు ఏర్పాటు చేసుకునే 5 నుంచి 6రకాల మదర్ బిట్స్‌లో కేవలం 3 నుంచి 4లోపు గూళ్ళలో మాత్రమే గుడ్లు పెడుతుందని, గూళ్ళలోని గ్రుడ్లను మరపడవలు, తీరప్రాంతాల్లో సంచరించే కుక్కలు, ఇతర జంతువుల నుంచి పొంచి ఉన్న ప్రమాదాల నుంచి కాపాడుకునేందుకు ముందస్తు జాగ్రత్తగా ఇసుకతో కప్పేస్తున్న ఆడతాబేలు సైతం సముద్రపు నీటిలోకి వెళుతుంద న్నారు. ఈక్రమంలో ఏప్రిల్ నెలలో గ్రుడ్లు పొదిగే (హేచింగ్) సమయం కావడంతో గూళ్లలో ఉన్న గ్రుడ్లను రక్షించుకునేందుకు సముద్రంలోకి మర పడవలను నిషేదించడంతో పాటు తీరప్రాంతానికి 8కిలో మీటర్ల దూరంలో ఉంచాలన్నది అటవీశాఖ నిబంధనగా ఆయన పేర్కొన్నారు. దుర దృష్టవశాత్తు సముద్రతాబేళ్లపై ఆ ధ్మాత్మిక ప్రాముఖ్యత, ఆహారం కోసమో, ఇతర లాభం కోసమో జరుగుతున్న దోపిడీని అరికట్టడంలో ప్రతిఒక్కరినీ సమన్వయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో నెల్లూరు, రాపూరు, ఆత్మకూరు, ఉదయగిరి, కావలి రేంజ్ ఆఫీసర్లు ఎస్.మాల్యాద్రి, పందిళ్ల రవీంద్రబాబు రావు శేఖర్, కుమార్రాజా, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

▶ నెల్లూరు టౌన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీధర్

**నెల్లూరు/వేదాయపాళెం, మేజర్‌న్యూస్ :** ఏపీదక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ నెల్లూరు టౌన్ విద్యుత్ ఆపరేషన్ డివిజన్ ఆధీనంలో ఉన్న 33/11 కెవి సబ్‌స్టేషన్ పరిధిలో రోడ్డు వెడల్పు పనులు జరుగుతున్నందున హౌసింగ్ బోర్డ్ కాలనీ, జడ్పీకాలనీ, సంజన్ గాంధీనగర్, పొదలకూరు రోడ్ పరిసర ప్రాంతాల్లో గురువారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాను తాత్కాలికంగా నిలిపివేయడం జరుగుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు మన్నేపల్లి శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మార్పును సహృదయులైన విద్యుత్ వినియోగదారులు గమనించాలని, అత్యవసర విభాగం వారు ముందస్తు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు.

## తహసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన పద్మావతి

▶ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి



**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** తోటపల్లి గూడూరు మండల తహసిల్దార్‌గా బి.పద్మావతి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల రెవెన్యూ బదిలీలలో భాగంగా గూడూరు డివిజన్ నుంచి తోటపల్లి గూడూరు బదిలీ అయ్యారు. గతంలో పలుచోట్ల తహసిల్దార్‌గా పనిచేయడంతో పాటు నెల్లూరు కలెక్టరేట్లో పని చేసిన అనుభవం కలదు తోటపల్లి గూడూరులో పనిచేస్తున్న ఇన్‌చార్జ్ తహసిల్దార్ కృష్ణ ప్రసాద్ బదిలీ కావడంతో అతని స్థానంలో పద్మావతి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ.. సాధ్యమైనంత వరకు సామరస్యంగా రెవెన్యూ సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తానని తెలిపారు. విధినిర్వహణలో తనకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## ఉపాధి పనులను పరిశీలించిన కేంద్ర బృందం




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన పనులను బుధవారం కేంద్ర జల కమీషన్ బృంద సభ్యులు ప్రదీప్ కుమార్, రామకృష్ణలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మండలంలోని బండగానిపల్లి పంచాయతీలో చెక్ డ్యాంల్లో కూలీలు చేపట్టిన పూడికతీత పనులను చేపట్టారు. అలాగే ఉదయగిరి పట్టణంలోని యాదవపాళెం, ఎస్టీ కాలనీల్లో ఇంకుడు గుంతల నిర్మాణాలను పరిశీలించారు. చెక్‌డ్యాంలు, ఇంకుడుగుంతల నిర్మాణం ద్వారా భూగర్భజలాల పెరుగుతాయన్నారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు రమణ, ప్రసన్న, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## జేసీని కలిసిన ఆగ్రో ఛైర్మన్ మాలేపాటి



**కావలి, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తీక్‌ని బుధవారం జిల్లా కార్యాలయంలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చాన్ని అందించారు. అనంతరం రైల్వే ఫీడర్స్ రోడ్డులో ఉన్న ఆగ్రోస్ కార్యాలయానికి వెళ్లి సిబ్బందితో సమావేశం నిర్వహించి పలు విషయాలు చర్చించారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే ఎస్సీవి

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు అన్నారు. బుధవారం నాయుడు స్వగృహంలో టీడీపీ నాయకులతో కలిసి యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచానికి భారతదేశం అందించిన గొప్ప వరం యోగా. యోగాతో మానసిక ఆందోళన, ఒత్తిడి, దిగులు వంటివి దూరమవుతాయి. శారీరక రుగ్మతలు తొలగిపోతాయి. ప్రతి ఒక్కరి శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా ఎంతో అవసరం. ప్రజలు ఆరోగ్యంగా ఉంటే సమాజం, దేశం ఆరోగ్యంగా ఉన్నట్లే. ప్రస్తుతం 177 దేశాలు యోగాను ఆచారిస్తుండడం భారతీయులుగా మనందరికీ గర్వకారణం అని తెలిపారు. ఈ నెల 21వతేదీ విశాఖ పట్రటణంలో జరుగుతున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సత్ర వాడ ప్రవీణ్. నారాయణ యాదవ్. కొనతనేరి సర్పంచ్ బాలాజీ నాయుడు. గోగినేని భాస్కర్ నాయుడు. సుబ్రహ్మణ్యం. పట్టణ ప్రజలు ప్రముఖులు అధికారులు నాయకులు పాల్గొన్నారు.




# బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి



**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు అన్నారు. ఆర్.కే.ఎస్. ఆర్.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువు తున్న విద్యార్థిని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ 2024-25 పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో అడ్వాన్స్ పరీక్షలతో 95 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. 500 కన్నా ఎక్కువ మార్కులు 9 మంది విద్యార్థులు సాధించారన్నారు. హేమంత్, గీతిక అనే ఇద్దరు విద్యార్థులు అవార్డు సాధించారు. సంజన, మాధవ, హేమలత ఎన్ ఎంఎంఎస్ కుఎం పికయ్యారు. ఈ సంవత్సరం నుండి మనబడిలో ఎన్సిసి. కూడా ప్రారంభించబడిందన్నారు సర్వేపల్లి రాధాకృష్ణ పేరుతో ఈ పుస్తకాలు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ అధ్యక్షులు సంధాని ఉపాధ్యాయులు ఉమాశంకర్, పిఈటి. మాండవ్య విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# అందుబాటులో ప్రఖ్యాత షుగర్, ఎండో క్రోనాలజీ వైద్య నిపుణులు

**గుడిపల్లి మేజర్‌న్యూస్:** స్థానిక పిఇఎస్ స్పెషాలిటీ ఆసుపత్రి నందు షుగర్, ఎండోక్రైనాలజీ ప్రఖ్యాత వైద్య నిపుణులు డా. ఎ.జీ.విక్రమ్ ఏంబి బిఎస్ (యు కె), సి.సి.టి(యుకె), ప్రతి రోజూ అందుబాటులో ఉంటారని పి.ఇఎస్ యాజమాన్యం తెలియజేసింది. అదేవిధంగా టైప్-1, టైప్ -2, గర్భధారణ మధుమేహం, పిట్యూటరీ, థైరాయిడ్, అడ్రినల్ రుగ్మతలు, ఇన్సులిన్ పంప్ థెరపీ, అస్టియో పోరోసిస్, కాల్షియం లోపాలు, అధిక రక్తపోటు, హార్మోన్ సమస్యలు మొదలగు ఆరోగ్య సమస్యలకు డాక్టర్ విక్రమ్ అందుబాటులో ఉంటారని, పై సమస్యలతో బాధపడు వారు ప్రతిరోజూ స్పెషాలిటీ ఆసుపత్రి నందు వైద్య సేవలు పొందవచ్చని పి .ఇ.ఎస్ ఆసుపత్రి యాజమాన్యం తెలియజేసింది.



# నీట్‌ఫలితాల్లో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన కేజేసీ విద్యార్థులు




**కుప్పం, మేజర్‌న్యూస్:** పట్టణంలోని కుప్పం జూనియర్ కళాశాల విద్యార్థులు నీట్ - 2025 ఫలితాలలో అత్యుత్తమ ర్యాంకులు సాధించాలని కుప్పం జూనియర్ కాలేజ్ చైర్ పర్సన్ శాంతా నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలేజ్ స్థాపించిన మొదటి సంవత్సరం నుంచి ఇంటర్మీడియట్ ఫలితాలలోనే, కాకుండా నీట్ లాంటి ప్రతిష్టాత్మకమైన పరీక్షలలో కూడా మంచి ర్యాంకులతో ఫ్రీ ఎంబీబీఎస్ సీట్లను సాధించి అగ్రగామిగా నిలిచిన ఏకైక విద్యా సంస్థ కుప్పం జూనియర్ కాలేజ్ అని తెలిపారు. నీట్ - 2025 ఫలితాలలో కుప్పం జూనియర్ కళాశాల విద్యార్థులైన ఎం.శంకర్ 720 మార్కులకు గాను 548 మార్కులు, ఆర్ .రంజిత్ 720/513 మార్కులు, ఎస్.అను 720/489 మార్కులు సాధించి, అత్యున్నత ఎంబీబీఎస్ సీట్లను కైవసం చేసుకుని మెడికల్ కాలేజీలో చేరిపోతున్నారని తెలిపారు. ఈ అద్భుత విజయాలు సాధించిన విద్యార్థులను కేజేసీ చైర్పర్సన్ శాంతా నాగరాజు, ప్రిన్సిపాల్ ఎం.బి సుప్రియ, అధ్యాపకులు అభినందించారు.

# శ్రీకాళహస్తి ధర్మరాజుల దేవస్థానం తిరణాలు గోడ పత్రిక ఆవిష్కరణ

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామీ దేవస్థానం అనుబంధ ఆలయమైన ద్రౌపతి సమేత ధర్మరాజులు స్వామి బ్రహ్మోత్స వాలు గోడ పత్రికలు బుధవారం శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి. ఈవో టి బాపిరెడ్డి బుధవారం ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కారుణ్య నియామకాలు,పరస్పర బదిలీలపై న్యాయం చేయండి

## -చీఫ్ ఇంజనీర్‌కు ఏపీఇసీఇఏ విజ్ఞప్తి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నాలుగు జిల్లాల్లో అసంపూర్తిగా ఉన్న కారుణ్య నియామకాలు భర్తీ చేయాలని,అలాగే ఉద్యోగుల పరస్పర బదిలీల విషయంపై తగిన న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏపీ ఇసీఇఏ జి-3045) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.సుధాకర్ ఏపీఎస్పీడీసీఎల్ కడప జోన్ చీఫ్ ఇంజనీర్ కృష్ణకుమార్ కు విజ్ఞప్తి చేశారు.మూడు రోజుల క్రితం బాధ్యతలు స్వీకరించిన కృష్ణ కుమార్ ను,అదేవిధంగా కడప లేబర్ కోర్టులో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ డివి. రంగరాజు లను బుధవారం అసోసియేషన్ సభ్యులతో వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారిని శాలువా పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ.. నూతనంగా ఏర్పాటు చేసినటువంటి నాలుగు జిల్లాల జోనల్ కమిటీని వారికి పరిచయం చేశారు. ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో దుగ్గాయపల్లి సబ్



స్టేషన్, కమలాపురంలో తొలగించినటువంటి విద్యుత్ కార్మికుడు వెంకటసుబ్బయ్యను విధుల్లోకి తీసుకోవాలని జిల్లా కమిటీకి, విద్యుత్ యాజమాన్యానికి, కాంట్రాక్టర్కు జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి కార్మికుడిని తొలగించడానికి వీలులేదని కమిషనర్ తెలియజేయడం జరిగిందన్నారు. కాంట్రాక్ట్ కార్మికుడు హైకోర్టుకు వెళ్లడం జరిగిందని అక్కడ న్యాయం జరుగుతుందని కోర్టు ఆర్డర్ వచ్చేవరకు కొత్తవారిని విధుల్లోకి తీసుకోకూడదని విద్యుత్ యాజమాన్యానికి తెలియజేసి నందుకు ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. కార్మికులకు నిరంతరం సహాయ సహకారాలు అందిస్తున్నటువంటి కర్నూలు జోన్ జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ బాలు నాయక్‌కు తమ అసోసియేషన్ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర నాయకులు ఇస్మాయిల్, కడప జిల్లా అధ్యక్షుడు సుబ్బరాయుడు, కడప జోన్ కమిటీ నాయకులు పి.రమేష్, రాజు, హరి నరసింహ, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# పాఠశాల సమస్యలు ఎవున్నా వెంటనే పరిష్కారం సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు పంపిణీ

**కుప్పం, మేజర్‌న్యూస్:** పాఠశాల సమస్యలు ఏవివున్నా వెంటనే పరిష్కారం చేయడం జరుగుతుందని, కుప్పం మైనార్టీ అధ్యక్షుడు జాకీర్ అహ్మద్ పేర్కొన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లలో భాగంగా విద్యార్థుల నోట్ బుక్స్, టెక్ట్స్ బుక్స్ లను అట్టహాసంగా జెడ్పీహెచ్ రాబర్ట్ సన్ పేట ఉర్దూ పాఠశాల నందు కుప్పం మైనార్టీ అధ్యక్షుడు జాకీర్ అహ్మద్ , పాఠశాల చైర్మెన్ అల్లాబకష్ , వైస్ చైర్మన్ అస్మత్ ,కో ఆప్షన్ మెంబర్లు ఖాసీం, జాలు, షామీర్, హెచ్ ఎం మోహన్ సింగ్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పిల్లలను ఉద్దేశించి మాట్లాడి పుస్తకాలు పంపిణీ చేశారు. పాఠశాల సమస్యలు ఏవివున్నా వెంటనే పరిష్కరిస్తామని జాకీర్ తెలిపారు.



# విశాఖపట్నంలో జరిగే యోగా దినోత్సవం విజయవంతం చేయండి

**పుంగనూరు మేజర్‌న్యూస్:** ఈనెల 21వ తేదీ విశాఖపట్నంలో జరిగే యోగ దినోత్సవం లో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బుధవారం డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ డా.అయుబ్ ఖాన్ అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన దైనందిన జీవితంలో యోగా ముఖ్య పాత్ర పోషిస్తోంది మానసిక ప్రశాంతతకు శారీరక ఆరోగ్యానికి యోగా ఎంతగానో తోడ్పడుతుందని యోగాను ప్రతీ ఒక్కరూ తమ జీవితంలో భాగం చేసుకోవడం ద్వారా ఉత్తమ ఫలితాలను సాధించవచ్చు అన్నారు అలాగే జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల లో యోగ టీచర్ వనిత మేడమ్ ను సన్మానించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు .



# రూరల్ తహశీల్దార్‌ను సన్మానించిన టీడీపీ నాయకులు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు రూరల్ మండల తహశీల్దార్‌గా జయప్రకాష్ బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనకు చిత్తూరు పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, క్రిష్టియన్ సెల్ అధ్యక్షులు మేషాక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు రాజాలు మర్యాద పూర్వకంగా కలసి, దుశ్శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రూరల్ మండల నాయకులు, అధికారులతో కలసి మెలసి మండల అభివృద్ధికి తాను శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు.



# యోగాంధ్రలో ఉద్యోగులు భాగమవ్వాలి

## - ద్రావిడ ఉపకులపతి



**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** ద్రావిడ విశ్వవిద్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యోగాంధ్ర ఆరోగ్య ఆంధ్ర మాసోత్సవాలలో భాగంగా బుధవారం విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవంను విశ్వవిద్యాలయ ఉద్యోగులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ముందుగా విశ్వవిద్యాలయ ఉప కులపతి ఆచార్య ఏం. దొరస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈనెల 21న వైజాగ్ లో నిర్వహించబడుతున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం నందు మనమందరం భాగస్వా మ్యులు కావాలని కోరారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి. కిరణ్‌కుమార్, డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య శ్యామల పాల్గొన్నారు.

# మోడల్ ప్రైమరీ పాఠశాలల పేరుతో పాఠశాలల విలీనం ఆపండి

**తిరుపతి ఎడ్యుకేషన్,మేజర్ న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా మోడల్ ప్రైమరీ పాఠశాల లు ఏర్పాటులో భాగంగా జిల్లాలో అందకు అనుగుణంగా తీసుకున్న నిర్ణయం వలన 580 ప్రాథమిక పాఠశాల లు విలీనం చేస్తున్నారని,ఇది అత్యంత హేయమైన చర్యగా అభివర్ణిస్తూ తక్షణమే ఆ నిర్ణయాన్ని విరమించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు బుధవారం ఒక ప్రకటనలో కోరారు.గత వైసిపి ప్రభుత్వ హయంలో జిఓ నెంబర్ 117 ను తీసుకొని వచ్చి 3,4,5 వ తరగతులను హైస్కూల్స్ నందు విలీనం చేసారని, దీనికి సంబందించి ప్రభుత్వ పాఠశాల లకు తీవ్ర నష్టం జరుగుతుందని తాము అధికారం లోకి వస్తే జిఓ నెంబర్ 117 ను రద్దు చేస్తామని ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు పేర్కొన్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఇటీవలే జనవరి లో 117 జిఓ ను రద్దు చేస్తున్నామని లోకేష్ గారు ప్రకటిస్తే అందరూ హర్షించామని, అయితే దాని స్థానం లో మెమో నెంబర్ ఈఎస్ఈ 02- 13021/4/2024 ను తీసుకొని వచ్చి రాష్ట్రం లోని సుమారు 33,000 వేల ప్రాథమిక పాఠశాల లను 28000 లకు పరిమితం చేస్తున్నారని అందులో భాగంగా మన జిల్లాలో 580 ప్రాథమిక పాఠశాల లు విలీనం చేస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రక్షాళన పేరుతో కేవలం పథకం పేరు మార్చి అదే విధానాలను కొనసాగిస్తున్నదని వాపోయారు.

కూటమి ప్రభుత్వానికి నిజంగా ప్రభుత్వ విద్యారంగంపై ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న పాఠశాలలు విలీనం చేయకుండా మోడల్ ప్రైమరీ పాఠశాల లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే ఆయా పాఠశాల ల దగ్గర విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు స్థానిక పాఠశాల ల దగ్గర ఆందోళన లు నిర్వహిస్తున్నారని, ప్రభుత్వం విలీనం నిర్ణయాన్ని విరమించుకోకపోతే జిల్లా, రాష్ట్ర కార్యాలయాల దగ్గర ఆందోళనలకు ప్రజలను సిపిఎం సమాయత్తం చేస్తామని హెచ్చరించారు.

# రూరల్ మండలం 17వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 17వ విడత సామాజిక తనిఖీ బృందం నెల్లూరు రూరల్ మండలంలోని 18 గ్రామ పంచాయతీలకు సంబంధించి గత కొన్ని రోజుల క్రితం నుండి ప్రతి గ్రామంలో సామాజిక తనిఖీ బృందం 01-04-2024 నుండి 31-03-2025 వరకు జాతీయ ఉపాధి హామీ పథకం, హౌసింగ్, నీటిపారుదల శాఖ పనులకు సంబంధించి పరిశీలించగా ఆమంచర్ల గ్రామానికి 66,760, దేవరపాలెం గ్రామానికి 500, దొంతాలి గ్రామానికి 2551, గొల్ల కందకూరు గ్రామానికి 500, కాకుపల్లి గ్రామానికి 1598, కలివేలపాలెం గ్రామానికి 14050, కందమూరు




గ్రామానికి 16511, కొమ్మరపూడి గ్రామానికి 5000, కొత్త వెల్లంటి గ్రామానికి 1000, ములుముడి గ్రామానికి 55214, పాత వెల్లంటి గ్రామానికి 45748, పెనుబర్తి గ్రామానికి 500, సజ్జాపురం గ్రామానికి 500, సౌత్ మోపూర్ గ్రామానికి 4241, ఉప్పుటూరు గ్రామానికి 18503, నెల్లూరు రూరల్ మండలంలో 18 గ్రామపంచాయతీలకు సంబంధించి 233176 రూపాయలు సామాజిక బృందం వారు రికవరీగా తేల్చడం జరిగింది. అదేవిధంగా పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి 180724 రూపాయలు రికవరీగా తేల్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ బి.విజయ్ కుమార్, పలు శాఖల అధికారులు, సామాజిక తనిఖీ బృందం అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# దుర్భరం... అశ్వనీపురం గిరిజన వాసం

**▸ నిధులు రాక... నిర్మాణాలు సాగక.. ▸ గుడిసెలకే పరిమితం**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రోడ్డుకు దూరంగా, పొలాల్లో నివాసాలు ఏర్పరుచుకున్న గిరిజనులు(యానాదులు) ప్రభుత్వ నిర్లక్ష్యంతో తాటాకు పూరిగుడిసెలకే పరిమితమై నివాసాలుంటూ దుర్భర పరిస్థితితో కొనసాగుతున్న వైనమిది. ఆత్మకూరు మండలం నువ్వురుపాడు మజరా అశ్వనీపురం సమీపంలోని పొలాల మధ్య జీవనం సాగిస్తున్న గిరిజనులు పలువురు దశాబ్ధకాలంగా పక్కాగృహాలకు నోచుకోవడం లేదు. గతంలో పొలాల మధ్య తాటాకు పూరిగుడిసెలు నిర్మించుకున్న ఆ గిరిజనుల్లో 12మందికి ప్రభుత్వం పక్కాగృహాలు మంజూరుచేయగా నిర్మించుకున్నారు. మిగతా 15మందికి పదేళ్ళ క్రితం పక్కాగృహాలు మంజూరుకాగా ఆగిరిజనులు ఉన్న ఇళ్ళను తొలగించి పక్కాగృహాల నిర్మాణాలు ప్రారంభించి ఆప్రక్కనే పూరిగుడిసెలు నిర్మించుకొని నివాసాలుండసాగారు. తీరా చూస్తే వారికి బిల్లులు మంజూరుకాలేదు. దాంతో ఇళ్ళ నిర్మాణ పనులు నిలిచిపోయాయి. ఇక ఆ విషయం గురించి ఎందరికి మొరపెట్టుకున్నా ఎవరూ పట్టించుకోనందున వారికి స్వంతంగా ఇళ్ళు నిర్మించుకునే స్థోమత లేక కూలీనాలీ పనులద్వారా జీవనం సాగిస్తూ తాటాకుపూరి గుడిసెల నివాసాలకే పరిమితమయ్యారు. గిరిజనులకు ఎన్నెన్నో పథకాలు అంటున్న ప్రభుత్వాలు వారు అనాదిగా రహదారులు, సైడుకాలువలు ,తాగునీటి వసతిలేకుండా నానా అవస్థలు పడుతుండగా ఏడాదిన్నర క్రితం సిమెంటురోడ్లు నిర్మించారు. తాగునీరు అందిస్తున్నారు. సైడుకాలువలు మాత్రం నిర్మించలేదు. కాగా రెండు కుటుంబాల వారు పక్కాగృహనిర్మాణ పనులు నిలిచిపోగా ప్రక్కనే పూరిగుడిసెలు నిర్మించుకొని నివాసం ఉంటుండగా రెండేళ్ళ క్రితం ఆగుడిసెలు అగ్నికి ఆహుతయ్యాయి. వారికి ప్రభుత్వం నుండి ఎలాంటి ఆర్థికసాయం అందించకపోగా కనీసం వారికైనా పక్కాగృహాలు మంజూరుచేయలేదని వారు ఆవేదనతో తెలిపారు. తమకు గతంలో నిలిచిపోయిన గృహాల బిల్లులు చెల్లించి వాటిని పూర్తిచేసుకునే అవకాశం కల్పించాలని, ఇంకా అవసరమైన వారికి పక్కాగృహాలు మంజూరుచేయాలని పదేపదే ఏళ్ళతరబడి విలేకరులకు విన్నవించినా, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులకు మొరపెట్టుకుంటున్నా ఏమాత్రం ఫలితం లేకపోతుందని వారు తీవ్ర ఆవేదనతో తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గంలో గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వం మంజూరు చేసిన పక్కాగృహాలకు సంబంధించి బకాయిలు ఇక హుళక్కేనా అని పలువురు చర్చించుకుంటున్నారు. గత ప్రభుత్వం తొలుత రాష్ట్ర విభజనతో గృహనిర్మాణానికి సంబంధించి ప్రత్యేక ఆన్‌లైన్ ఖాతాలు ఏర్పడనందున బిల్లుల చెల్లింపు నిలిచిపోయిందని అప్పట్లో అధికారులు చెబుతుండేవారు. అప్పట్లో నూతన ప్రభుత్వం ఏర్పడ్డాక నియోజకవర్గంలో 19,239గృహాలు పూర్తికాగా 3815గృహాలు వివిద దశల్లో ఉండేవి.



9242మంది గృహాల నిర్మాణాలు ప్రారంభించలేదని తెలిపారు. 2014లో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడగా వివిద కారణాలతో మూడేళ్ళ తరువాత గృహనిర్మాణ కార్యక్రమం ఆరంభమైంది. అప్పటికే ఆత్మకూరు మండలంలో 150గృహాల నిర్మాణాలు నిలిచిపోగా దాదాపు 50లక్షల రూపాయల బకాయిలుండేవి. అశ్వనీపురం గిరిజనకాలనీలో 14ఇళ్ళ నిర్మాణం నిలిచిపోయి ఈనాటికీ పునాదులకే పరిమితమై కన్పిస్తున్నాయి. వారికి బిల్లులు చెల్లించనందున నిర్మాణం కొనసాగించలేక పూరిగుడిసెల్లో జీవనం సాగిస్తున్నారు. నాలుగు చినుకులు పడినా తమ అవస్థలు వర్ణనాతీతంగా ఉంటాయని వారు వాపోతున్నారు. తాము నిరుపేదలం కావడంతో స్వంతంగా ఈ గృహాలను నిర్మించుకోలేకున్నామని వారు చెబుతుంటారు. గతంలో గృహాల నిర్మాణాలు పూర్తిచేసిన పలువురికి తుదిబిల్లు కూడా రాలేదని చెబుతున్నారు. నియోజకవర్గంలోని ఆరుమండలాల్లో దాదాపు 3కోట్ల రూపాయల బకాయిలున్నాయని అప్పట్లో అధికారులు తెలిపారు. నేటి అధికారులను ఆ బకాయిల గురించి అడుగగా ఇంకా చెల్లించలేదని పేర్కొన్నారు. ఏళ్ళు గడిచిపోతున్నా ఆ బకాయిల గురించి ఎవరూ పట్టించుకోనందున ఇక హుళక్కే అని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా నానా అవస్థలు పడుతున్న అశ్వనీపురం గిరిజనుల గృహనిర్మాణ బిల్లులు చెల్లించాలని, లేదా కొత్త ఇళ్ళు మంజూరుచేయాలని వారు కోరుతున్నారు. ఆరునెలల క్రితం అధికారులు వచ్చి తమకు ఇళ్ళు మంజూరుగురించి వివరాలు నమోదుచేసుకున్నారని, అయినా ఇంకా ఎలాంటి మంజూరులు లేవని వారు పేర్కొన్నారు. తాజాపాలకులు కానీ, ఉన్నతాధికారులుకానీ స్పందించి ఆగిరిజనుల తాటాకు గుడిసెల నివాసాలను తప్పించి పక్కాగృహాలు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## కాకాణి కుమార్తె పూజితని కలిసిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు డైకాస్ రోడ్డులో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కుమార్తె కాకాణి పూజితతో బుధవారం వైసీపీ నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి బేటీ అయ్యారు. ఈ సందర్భంగా పర్వతరెడ్డి చంద్రశేఖర్ పూజితతో పలు విషయాలను చర్చించారు.

## దోబీఘూట్‌లు లేక రజకుల ఇక్కట్లు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణానికి సంబంధించి దోభీఘూట్‌లు లేనందున రజకులు తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారు. ఈ రెండేళ్ళు తప్ప గత ఐదారేళ్ళుగా వర్షాలు కురవక చెరువులో నీరు లేక వాగులు, వంకలు కూడా ఎండిపోవడంతో వారి అవస్తలు వర్ణనాతీతంగా ఉంటుండేవి. దూరంగా ఉన్న బగ్గేరు ఎంతో ప్రయాసతో వెళ్ళితో అక్కడ మడుగుల్లో కొద్దిపాటి నీరుండడంతో పట్టణంలోని రజకులంతా వెళ్ళి అక్కడ ఉతకడం ఇబ్బందిగా ఉండేది. కొందరైతే ఇళ్ళలోనే ఇబ్బందిపడుతూ దుస్తులు ఉతుక్కునేవారు. ఈదపా పుష్కలంగా వర్షాలు కురిసినా చెరువులో దుస్తులు ఉతుక్కోవడం అసౌకర్యంగా, కొంత ఆందోళనకరంగా ఉంటుందని, దోభీఘూట్లు ఉంటే తమ అవస్తలు తొలుగుతాయని పదేపదే అధికారులు, నాయకుల వద్ద మొరపెట్టుకుంటున్నా ఫలితం లేకపోయిందంటున్నారు. 16సంవత్సరాల క్రితం చెరువువద్ద ఒక దోభీఘూట్ నిర్మించగా కొంతకాలానికి శిథిలమైందని, షెడ్, ఘూట్‌ఫ్లాట్‌ఫారంలు శిథిలమయ్యాయని, మోటర్ ఏమైందో తెలియదని, తాము దుస్తులు ఉతికి ఆరబెట్టేందుకు గతంలో ప్రభుత్వం కేటయించిన స్థలంలో ఆర్అండ్‌బి అతిధిగృహం నిర్మించారని రజకులు చెబుతున్నారు. తాము దోబీఘూట్‌లు నిర్మించాలని కోరినపుడు



సొసైటీల ద్వారా నిర్మించాల్సి ఉందని, ఆప్రకారం అందరూ సంఘాలుగా ఏర్పడాలని చెబుతుండేవారని, అలా చేసినా దోబీఘూట్‌లు మంజూరు కాలేదని, అనాదిగా తాము కోరుతూనే ఉన్నామన్నారు. ఆత్మకూరు పట్టణం విస్తరించడం, మున్సిపాలిటీగా, రెవిన్యూ డివిజన్‌గా మారడంతో తాము ఎక్కడబడితే అక్కడ ఉతికే పరిస్థితి లేదంటున్నారు. తాము దుస్తులు ఉతికేందుకు చెరువు సమీపంలో రెండు దోబీఘూట్‌లు నిర్మించాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# ఎమ్మెల్యేతో కలిసి పార్కుకు శంకుస్థాపన చేసిన వేమిరెడ్డి





**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** స్థానిక 18వ డివిజన్ పరిధిలోని ఆనం మహేష్ రెడ్డి లేఔట్‌లో వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డితో కలిసి బుధవారం నూతన పార్కుకు టెంకాయ కొట్టి శంకుస్థాపన చేశారు. కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సంకల్పించిన చంద్రన్న పార్కుల బాటలో భాగంగా హరినాధపురంలో నూతన పార్కు ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి చేపట్టిన ఒకే రోజు 309 అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన విజయవంతమై రికార్డు సృష్టించిందన్నారు. నేడు చేపట్టిన చంద్రన్న పార్కుల బాటతో మరో మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం శుభ పరిణామమన్నారు. రూ. 1.76కోట్ల వ్యయంతో ఆధునిక వసతులతో కూడిన పార్కును ఏర్పాటు చేయడం అభినందనీయమని, ప్రజలు ఆహ్లాదకర వాతావరణంలో సేద తీరేందుకు పార్కులు ఎంతగానో దోహదం చేస్తాయని విజయ భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ అశోక్ నాయుడు, 18వ డివిజన్ అధ్యక్షుడు పెనాక శ్రీనివాసులు రెడ్డి, టీడీపీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వెలుగు ఏపీఎంగా స్రవంతి బాధ్యతల స్వీకరణ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి మండల వెలుగు కార్యాలయ ఏపీఎంగా షారా స్రవంతి బుధవారం స్థానిక వెలుగు కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈమె నెల్లూరు డిఆర్డీఏ కార్యాలయంలో ఉన్నతి ఏపీఎంగా పనిచేస్తున్నారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడ నియమించబడ్డారు. ఈ సందర్భంగా ఆమెకు కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. పొదుపు సభ్యులు సీసీలు నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలన్నారు.

## రెండు భవనాలను సీజ్ : టౌన్ ప్లానింగ్ అధికారులు



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నగరంలోని జేమ్స్ గార్డెన్, వెంకటరాంపురం ప్రాంతంలో భవన నిర్మాణ అనుమతులను అతిక్రమించి విరుద్ధంగా నిర్మిస్తున్న రెండు భవన నిర్మాణాలను బుధవారం టౌన్ ప్లానింగ్ అధికారులు సీజ్ చేయడం జరిగింది. నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ సిటీ ప్లానర్లు రఘునాథరావు, వేణుల ఆధ్వర్యంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది అక్కడికి వెళ్లి వాటిని సీజ్ చేయడం జరిగింది.

# కమనీయం శ్రీ వేంగమాంబ కళ్యాణం

### పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే కాకర్ల



**దుత్తలూరు / వింజమూరు, మేజర్‌న్యూస్ :** దుత్తలూరు మండలం నర్రవాడ గ్రామంలో వెలసియున్న శ్రీ వేంగమాంబ పేరంటాల అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవరోజు పసుపు కుంకుమ కార్యక్రమం తదుపరి అమ్మవారి కళ్యాణోత్సవం కన్నుల పండుగ కమనీయంగా నిర్వహించారు. అమ్మవారికి ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పట్టు వస్త్రాలను సమర్పించారు. ఉదయాన్నే అమ్మవారికి గురవయ్య నాయుడు దంపతులకు అభిషేక కార్యక్రమాలు జరిపించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ వేదికపై అధిష్టింప చేశారు వేద పండితులు అమ్మవారి కళ్యాణాన్ని శాస్త్ర విధిగా జరిపించారు. ముందుగా అమ్మవారి చరిత్రను వివరిస్తూ భక్తులకు తెలిపారు. అనంతరం అమ్మవారి కళ్యాణ తంతును శాస్త్రవిధిగా వేదమంత్రాలతో నిర్వహించారు. కళ్యాణ ఘట్టంలో అతి ముఖ్యమైనది గుణజీర ధారణ గావించారు. తదుపరి మాంగల్య ధారణ గావించారు. మాంగల్యాన్ని భక్తులందరికీ దర్శించే విధంగా దర్శన భాగ్యం కలిగించారు. కళ్యాణంలో చివరిగా ముత్యాల తలంబ్రాలను పోశారు. భక్తులు అమ్మవారి కళ్యాణాన్ని కనులారా దర్శించి మానసిక ఆనందాన్ని పొందారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించి పునీతులయ్యారు. ఈ కార్యక్రమాలను ఆలయ ఈవో ఉషశ్రీ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కావలి డీఎస్పీ పి.శ్రీధర్ కలిగిరి సీఐ వెంకటనారాయణ ఇతర మండలాల ఎస్ఐలు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ భారత ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు కుమార్తె ఎం.దీపా వెంకట్, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, కాకర్ల వెంకట్, కల్లంపాటి గురవయ్య నాయుడు, మాలేపాటి చైతన్య, ఉండేలా గురవారెడ్డి, దామా మహేష్, పేలపూడి వెంకటరత్నం, ఎల్‌సి రమణారెడ్డి, శ్రీకుర్తి రవీంద్రబాబు, చంద్ర, మధుసూదన్ రావు, గణపం సుదర్శన్ రెడ్డి, కొట్టే వెంకటేశ్వర్లు, మధుమోహన్ రెడ్డి, చేదర్ల మల్లికార్జున, గూడా నర్సారెడ్డి, గాలి రామ్మోహన్ నాయుడు, బొల్లినేని రామారావు, ఆలయ పాలకమండలి చైర్మన్ సురేష్ బాబు, కరుణాకర్, వెంకటేశ్వర్లు, పచ్చవ వెంగయ్య, వేమూరి మునలయ్య, అధిక సంఖ్యలో భక్తాదులు హాజరయ్యారు.








సూర్య

# విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

**కావలసిన సెంటర్లు**

నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, అనంతసాగరం, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

**నేటి దినపత్రిక సూర్య కార్యాలయం**

మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

**9000118811, 9000483583**


## చెత్త సేకరణను పరిశీలించిన హెల్త్ ఆఫీసర్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా బుధవారం స్థానిక 13/2 సచివాలయం మస్టర్‌కు హాజరై పారిశుధ్య కార్మికుల అటెండెన్స్ తీసుకోవడం జరిగింది. వార్డులో డోర్ టు డోర్ చెత్త సేకరణ ను పర్యవేక్షించారు. ప్రతి ఒక్క ఇంటి వారు చెత్తను చెత్త వాహనంకు మాత్రమే ఇవ్వాలని రోడ్డు పక్కన కుప్పలుగా పెట్టకూడదని, ఆ విధంగా రోడ్డు పక్కన చెత్త వేసే వారికి పెనాల్టీస్ వేయవలసిందిగా సూచించారు. వార్డులోని ప్రతి ఒక్క రోడ్డు ఎండ్ టు ఎండ్ క్లీన్‌గా ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని సెక్రటరీలకు సూచించారు. కాలువలలో నుంచి పూడిక తీసి రోడ్డుమీద వేసిన పూడికను వెంట వెంటనే క్లియర్ చేయవలసిందిగా సూచించారు. వాడుకలో లేని పాత మోటార్ వాహనములు ఏవైనా రోడ్డుమీద నిలిపినచో అవి సంబంధిత టౌన్ ప్లానింగ్ డిపార్ట్మెంట్ కి తెలియజేసి క్లియర్ చేయవలసిందిగా సూచించారు.

## తహసిల్దార్‌ను కలిసిన జనసేన నాయకులు



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండల నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన కే.అనిల్ కుమార్‌ను బుధవారం ఏఎస్.పేట మండలం లోని జనసేన నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ అనిల్ కుమార్‌కు శాలువా కప్పి సత్కరించారు. మండలంలోని పలు విషయాలపై తహసీల్దార్ చర్చించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల కన్వీనర్ సయ్యద్ అక్బర్ బాషా, మండల జనసేన నాయకులు ప్రవీణ్, ఖాజా నవాజ్ మొహమ్మద్ సిరాజ్, మొహమ్మద్ వలి జాన్, యూ.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.